# ఆటబొమ్మ

**— బాలామణి**

అమూల్ స్ప్రే డబ్బాను రెండు వైపులా మధ్యకు నొక్కితే ఎలా వుంటుందో చూడటాని కి గణపతి ముఖం అలా ఉంటుంది. దానికి తగ్గట్టుగా లొడా లొడా వాగే స్వభావం. భార్యను నమ్మకపోవడం అతని ప్రత్యేకత.

"ఎంతకొన్నావు"

"పావుకేజీ రూపాయి"

"రూపాయా? డబ్బులేమైనా చెట్టు నుండి వేళ్ళాడుతుండే తెంపుకొచ్చి నీ చేతికిస్తున్నాననుకుంటున్నావా? చేతికి ఎముకలేనట్టు వాడెంత చెపితే అంతకు కొనేయడమేనా? అహ నాకు తెలియకడుగుతా ఇంట్లో ఏం పని వెలగబెడుతున్నట్టూ— పిల్లలకు నాకు ఇంత వండి పడెయ్యడం పెద్దపని అనుకుంటూ అలసిపోతున్నావా? ఈ మాత్రం చెయ్యకపోతే ఎందుకు నీ ఆడజన్మ ఇప్పుడు ఆడవాళ్ళు మగవాళ్ళతో సమానం అంటూ హక్కులు అంటూ ఉద్యోగాలు వెలగబెడుతూ సంపాదిస్తున్నారు తెలుసా? నీవు ఒక్క అడుగు అలా మార్కెట్టుకు వెళ్ళి కూరలు తీసుకురాలేవూ? ఓ అర్ధరూపాయి మిగులుతుంది. కష్టపడి సంపాదించే వాడికి తెలుస్తుంది డబ్బు విలువ. ఏ కష్టం చేయకుండా ఇంట్లో కూర్చుని తినే నీకు నాకష్టం విలువెలా తెలుస్తుంది. కూరలకని రూపాయి ఇచ్చి వెళితే ఆ రూపాయి ఖర్చు చెయ్యడమే తెలుసు."

భార్య సుశీలమ్మ నిజమేననుకుంది. భర్త కష్టపడి సంపాదిస్తుంటే ఏ పనీ (వంటపని ఓ పనేనా? అని భర్తనడం గుర్తుంచుకుని) లేని నేను అలా మార్కెట్టుకు వెళ్ళి కూరలు కొనాలి. మా కోసం కష్టపడుతున్న ఆయన మనసుకి కష్టం కలిగించకూడదు. ఆయన చెప్పిన మాట వినాలి అనుకునేది.

మార్కెట్టుకు వెళ్ళి కూరలు తెచ్చిన రోజన.

"ఏమే ఎవడైనా మార్కెట్టు దగ్గరకు రమ్మని కబురంపాడా? లేక చెప్పే వెళ్ళాడా? సింగారించుకొని మరీ వెళ్ళావు. ఏదో కోపంలో నేను అంటే మాత్రం ఆలోచించుకునే బుద్ధుండక్కర్లా? ఆడదానివని తన్నకుండా వదిలేస్తున్నాను. ఇలాంటి వెర్రి మొర్రి వేషాలు వేసి ఇంటి పరువు రోడ్డుమీద పరచకు. భగవంతుడు నీకా తలకాయ ఇచ్చింది ఆలోచించటానికి తలనిండా పూలు పెట్టుకోవటానికి కాదు."

ఇలా భార్య ఏ పని చేసినా ఏ వస్తువు కొన్నా అవి కిరాణా సరుకులైనా కూరగాయలైనా ఆఖరికి పాలు పెరుగు కొన్నా, కూర్చొన్నా, నిలబడినా వేధింపు సాధింపు ఆ ఇంట్లో అనంతంగా సాగిపోవాల్సిందే.

ఇవన్నీ గాక "స్త్రీకి స్వాతంత్ర్యం అవసరం లేదనే మాటను జీర్ణించుకున్నాడు."

ఆడది అనేది గాలికెగిరే చిత్తు కాగితం లాంటిది. దానిమీదెప్పుడూ మగవాడు పేపర్ వెయిట్‌లాఉండాలి. లేదంటే ఆడది గాలికెగిరి పోతుంది... అన్నది అతని స్థిరమైన అభిప్రాయం.

గణపతి ఎదురుగా మౌనంగా నిశ్శబ్దంగా అచేతనంగా నిలబడ్డం చాటుగా కన్నీరు కార్చడం సుశీలమ్మ దైనందిన జీవితంలో ఒక భాగం.

ఎప్పుడు బడితే అప్పుడు తలారా స్నానం చేసి తులసి కోట చుట్టూ తిరుగుతూ

"నా కాళ్ళ మీద నేను నిలబడలేని అశక్తురాలైన ఆడదానిగా ఎందుకు పుట్టించావు? పుట్టించినా ఇలాంటివాడికి భార్యగా బ్రతకమనీ ముగ్గురాడపిల్లలకు తల్లిని కమ్మని ఎందుకు శపించావు? ఇతని చేతుల్లో, చేతల్లో, మాటల్లో చూపుల్లో నలిగి సతమతమవుతూ ప్రతీ క్షణం ఛస్తూ బ్రతకమన్నాను. నాకు త్వరగా చావు ప్రసాదించమని కోరాలనీ ఉంది. నాకిచ్చిన ఆడపిల్లలు బ్రతుకులైనా బాగుపడి మనశ్శాంతిగా బ్రతకాలని వాళ్ళ నుదుట వ్రాయాలనీ నిన్ను రోజూ కోరటానికి నాకు బ్రతకాలనుంది." అంటూ పదే పదే కనిపించని దేవుణ్ణి మొక్కుకుంటూ, ఉపవాసాలతో పొట్టను ఎండబెట్టి, కన్నీళ్ళతో దాహం తీర్చుకోవడం ఆమెకు పరిపాటై పోయింది.

ప్రత్యక్షంగా తల్లి పడేపాట్లు పరోక్షంగా చెందే ఆవేదన శైలజ గమనించింది.

తల్లిలా కృంగిపోకుండా ఉండడం కోసం ఆర్థిక స్వాతంత్ర్యం కోసం, తనకాళ్ళ మీద ఆత్మస్థైర్యంతో వ్యక్తిగా నిలబడ్డకోసం ఉద్యోగం చేయాలనుకొంది.

శైలజ అలా అనుకుందే గాని, మనసులో ఓ మూల భయంగానే ఉంది. ఉద్యోగానికొవలసిన కనీస అర్హతలు లేకుండానే తండ్రి మాట కాదనలేక పెళ్ళి పీటల మీద కూర్చోవలసి వస్తుందేమోనని.

శైలజ టెన్త్ పరీక్షలు వ్రాయగానే సంబంధాలు చూడ్డం మొదలెట్టాడు గణపతి. కట్నాల సమస్య వల్ల వచ్చిన సంబంధాలు వెనక్కి తిరిగి వెళ్ళిపోవడంతో పెళ్ళయ్యేంతవరకూ టెన్త్ పాసయినదాన్ని ఖాళీగా కూర్చోనివ్వడమెందుకు అనుకుంటూ కాలేజీలో జాయిన్ చేసాడు.

తండ్రి ఇచ్చిన అవకాశాన్ని శైలజ, సద్వినియోగ పర్చుకుంది.

శైలజ ఉద్యోగంలో జాయిన్ అయిన రోజన సుశీలమ్మ సంబరపడిపోతూ పండుగ చేసింది. ఇల్లంతా శుభ్రంగా కడిగి పిండివంటలతో దేవుళ్ళకు నైవేద్యాలు పెట్టింది.

తనలా కాకుండా తన కూతురు ఆర్థిక స్వాతంత్ర్యమున్న ఆడపిల్ల. భర్తపై ప్రతీ పైసా గురించి ఆధారపడకుండా తనకంటూ ఓ వ్యక్తిత్వమున్న స్త్రీ అనుకొంది శైలజ తల్లి.


"భగవంతుడా! నా మొర ఆలకించావు తండ్రీ. మిగతా వాళ్ళకు కూడా చల్లగా చూడు. వాళ్ళ నుదుట మంచి చదువులు చదివి ఉద్యోగస్థులై మనశ్శాంతిగా బ్రతకమని వ్రాయి" అని దేవుళ్ళను ప్రార్థించింది.

పెళ్ళయిన తరువాత ఆడదాని బ్రతుకు భర్త మీద భర్త ఆలోచనల మీద ఆధారపడి ఉంటుంది. శైలజకు పెళ్ళయితే చేసుకున్న తనిష్ట ప్రకారం శైలజ ఉద్యోగం చెయ్యడమో, మానెయ్యడమో ఆధారపడి ఉంటుంది అనుకున్నాడు

గణపతి.

అందువల్ల శైలజ చదువులో ప్రతీ ఏడాది ఫస్టు వచ్చినా, ఉద్యోగంలో జాయిన్ అయినా నిర్లిప్తంగానే ఉండిపోయాడు.

సంవత్సరం తరువాత శైలజ సంపాదించిన సంపాదనతో పాటు ఏభై వేల కట్నంతో మిగతా లాంఛనాలతో రామేశానికిచ్చి పెళ్ళిచేసి ఓ బరువు దించుకున్నట్లుగా ఫీలయ్యాడు గణపతి.



రామేశానికి ఇద్దరు చెల్లెళ్ళున్నారు. వెనక చిల్లిగవ్వ ఆస్తి లేదు. ఉన్నదల్లా తండ్రి పోగానే వచ్చిన జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం. వచ్చిన జీతంతో ఇల్లు గడుపుతూ ఇద్దరి చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చేయాలంటే ఈ రోజుల్లో అంత తేలికైన పనికాదు. అందువల్ల ఉద్యోగమున్న శైలజను సకల లాంఛనాలతో వివాహం చేసుకున్నాడు.

స్త్రీ అంటే సామాన్యంగా అందరికీ ఉన్న చులకన భావంతో పాటుగా ఆడదంటే ఇంట్లో మూలన ఉండే చెత్తబుట్ట అనేఅభిప్రాయం అతనిలో ఉంది. ఉద్యోగం చేస్తూన్న శైలజ తనను నిర్లక్ష్యం చేస్తుందేమోనని ఆమెను అదుపులో పెట్టాలనుకున్నాడు.

శైలజకు పెళ్ళయిన తరువాత తీసుకున్న జీతాన్ని భర్త చేతిలో పెట్టగానే.

“నీ జీతంలో ఏభై తక్కువైంది ఎందుచేత” నిలదీశాడు రామేశం.

“మా కొలీగ్ రిటైర్ అయ్యినందుగ్గానూ...”

శైలజ మాటలకు అడ్డొస్తూ “పంజాయిషీలు వినడం నాకిష్టం ఉండదు. వచ్చిన జీతం మొత్తం నా చేతిలో పెట్టిన తరవాత నీక్కావల్సింది అడిగి తీసుకో. ఇక నుండి నేను చెప్పింది చెయ్యడమే నీ పని. ఒకసారి చెపితే అర్థం చేసుకుంటావనుకుంటాను.”

జాకెట్టు కొనుక్కోవడానికి డబ్బులు కావల్సి వచ్చి భర్తను అడగబోయిన శైలజ ఖంగుతింది.

“నీకున్న బ్లౌజుల్లో ఏదో ఒకటి వేసుకెళ్ళు. మ్యాచింగ్‌లు, గీచింగ్‌లు ఏం అవసరం లేదు. అంతగా మ్యాచింగ్ లేందే బాగుండదనిపిస్తే భుజాలనిండా పవిట కప్పుకొనివెళ్ళు నిండుగా ఉంటుంది. అదే పద్ధతి కూడాను. టింగురంగా మంటూ తయారై ఆఫీసు కెళ్ళి ఆఫీసులో మగాళ్ళకు ఫోజులు కొడదామనకుంటున్నావేమో! వాళ్ళు దగ్గర పెట్టుకొని మసులుకో” అధికారంతో ఆంక్షలు విధించేశాడు.

శైలజకు పెళ్ళికాక మునుపు ఆమెక్కావల్సిన వస్తువులు బట్టలు కొనుక్కోగా మిగిలిన జీతం తండ్రి చేతికిచ్చినా ఆయనేమీ అనేవాడు కాదు. రామేశం అలాఅనగానే శైలజ చాలాబాధపడింది. స్వతంత్రంగా ‘టీ’క్కూడా ఖర్చు పెట్టుకోలేని పరిస్థితికి వచ్చిన చీర, వచ్చిన పూలు, వచ్చిన పుస్తకం కనీసం కంటితో కూడా చూడలేని దుస్థితికి దుఃఖం కలిగింది.

“స్వతంత్రం, స్వేచ్ఛ అనే పదాలు జీవితంలో ఇహ ఎక్కడివి? పెళ్ళయిన మరుక్షణమే ఈ జీవితం రామేశానికి తాకట్టుకు లోనైంది కాబోలు” బరువుగా ఊపిరి తీసుకొని స్వగతంగా అనుకొంది.

శైలజ ఆఫీసు నుండి ఇంటికి అరగంట ఆలస్యంగా వచ్చిన రోజున—

“ఇంతసేపు ఎవడితో కులికి వచ్చావు? విన్నే? దొరికిపోయావని మాటలు రావడం లేదా?”అంటూ చెంప ఛెళ్ళు మనిపించేవాడు

రామేశం.''

భార్య అలాంటిది కాదని తెల్సినా, అలుసిస్తే నెత్తికెక్కి కూర్చుంటుందని అప్పుడప్పుడు చెయ్యి, నోరు చేసుకునేవాడు.

భారత స్త్రీ సాంప్రదాయాన్ని నరనరాల్లో జీర్ణింపచేసుకున్న శైలజ ఏనాటికైనా భర్త తనను ఆదరిస్తాడని భర్త ఎన్ని అన్నా భరిస్తూ ఆడదానిగా పుట్టినందుకు కన్నీళ్ళు కారుస్తూ ఉండేది.

శైలజ సంసారాన్ని చూడ్డానికి వచ్చిన తల్లి సుశీలమ్మ కూతురు ముఖంలో మునుపటి సంతోషం లేకపోవడం గమనించి ఆందోళన చెందింది.

''ఏమ్మా అల్లుడుగారు నీతో బాగానే ఉంటున్నారా'' సంశయిస్తూ అడిగింది.

తల్లి అలా అడిగేసరికి మనసులో అదిమిపట్టి ఉంచిన దుఃఖం బయటకు పొంగిపొర్లగానే తల్లి ఒళ్ళో వెళ్ళబోసుకుంది.

ఆర్థిక స్వాతంత్ర్యములేకుండా మగవాడి అధీనంలో ఆనాడు ఆడవాళ్ళు ఉన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యమున్నా ఈనాడు మగవాడు అధీనంలోనే ఉంటున్నారు. దానికి నిదర్శనం నువ్వూ—నేనే నమ్మా. మనసు చంపుకొని స్త్రీ—స్వేచ్ఛ హక్కులు గురించి ఆలోచించకుండా మల్లె తీగ వంటిది మగువ జీవితం మగాడనే చల్లని పందిరుంటే వాలునని అనుకుంటే ఆడదాని జీవితం సుఖంగా హాయిగా సాగిపోతుందేమోనమ్మా'' అంటూ చెప్పుకుపోతున్న శైలజ మాటలు సుశీలమ్మకు వినిపించడం లేదు.

కూతురు బాధ వినగానే ఆమె హృదయంలో సముద్రపు ఘోష మొదలైంది. ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోతే భర్త వల్ల బాధలుంటాయేమోననుకొని కూతుళ్ళ ఆర్థిక స్వాతంత్ర్యం కోసం పూజలు ఉపవాసాలు, నోములు నోచింది ఇప్పుడు ఇంట్లో వాకిరి, బయట వాకిరితో పాటు భర్తనే అధికారంతో కూడిన దౌర్జన్యాన్ని కూతురు సహించడంతో ఆమె మనసు అల్లకల్లోలమైంది.

''నా బాధ నీకు తప్ప ఎవరికి నివేదించగలను స్త్రీ ఒక్కొక్కడుగు ముందుకు వేస్తూ సాగిపోతూంటే మగాడు కంటకమై ఆమెను ఏదో ఒకవిధంగా బాధిస్తూనే ఉంటున్నాడు. ఆ బాధను తట్టుకునే శక్తినీ మనస్థైర్యాన్ని స్త్రీకివ్వమని కోరుకుంటున్నాను. మనసులోనే భగవంతుడ్ని ప్రార్థిస్తూ ఉంది సుశీలమ్మ.

●

**పరిమళ సౌరభాలు — వికసించే వేళ!**
**సుమధుర సుగంధాలు — ప్రవహించే మేళ!!**

# షేక్ నెఫ్ జాని అరేబియన్ కామసూత్రాలు

—[illegible]—

## జీవనోత్పత్తి

ఓ వజీర్! భగవంతుడు నిన్ను రక్షిమగాక! నే చెప్పే విషయాలు తెలుసుకుని మసులుకో!!

స్త్రీతో రమించడానికి ముందు నీ కడుపును ఆహార పానీయాలతో భర్తీ చేయకు. అది ఖాళీగా వుంటేనే మంచిది. నీ కడుపు నిండుగా వుండి నీవు సంభోగించినట్లయితే— అది మీ ఇరువురికీ చెరుపు కలుగ చేస్తుంది. నీకు సన్నిపాత జ్వరం గానీ లేదా వాతరోగం గానీ సంభవించే ప్రమాదం వుంది. ఒకవేళ ఆ ప్రమాదం అదృష్టవశాత్తూ తప్పినా మూత్ర సంబంధమైన ఇబ్బందులు లేదా కంటి చూపు మందగించడం మాత్రం తథ్యం.

నీ కడుపులో తక్కువ ఆహార పానీయాలుంటే, నీకెలాంటి అనారోగ్యమూ సంభవించదు.

రతి జరపదలుచుకున్నపుడు, నీ భార్యను అందుకు ప్రోత్సహించి ఉత్తేజాన్ని ఉల్లాసాన్ని కలిగించి — ఆమెను రతీ క్రీడాసక్తురాలిని గావించు. అప్పుడు మీ ఇరువురూ సంభోగించేటపుడు ఒకే సమయంలో భావప్రాప్తి పొందగలుగుతారు. ఇద్దరూ ఏక సమయంలో సంతృప్తి చెందుతారు.

స్త్రీ యోనిలోకి మేఢ్రాన్ని జొనిపేముందు ఆమె శరీర భాగాలను ఉద్రేక పరచి రతికి సుముఖురాలిని చేయాలి. ఆమె చెక్కిళ్ళను ముద్దాడాలి. పెదవుల్ని కలిపి అధరామృతాన్ని గ్రోలాలి. వక్షోజాలను పిసికి, వాటి మొనలను సున్నితంగా నలపాలి. ఆమె నాభి స్థానాన్ని, తొడలను ముద్దులతో ముంచెత్తాలి. ఆ తరువాత క్రింది భాగాలకు చక్కలిగిలి కలిగేలా నిమరాలి. సున్నితంగా కితకితలు పెట్టాలి. బహువుల్ని సున్నిత దంత క్షతాలతో గిలిగింతలు కలుగజేయాలి. ఆమె శరీరంలో ఏ అవయాన్ని నిర్లక్ష్యం చేయవద్దు. పురుషుడు ఆమె యోనికి అతుక్కుపోయినంత చేరువగావాలి. ఆమె అంటే మీకెంత ప్రేమో, ఇష్టమో తెలియ బరచాలి. పరస్పరం ఇరువురూ కాళ్ళు పెనవేసుకోవాలి. ఆమెను సంపూర్ణంగా కౌగిటిలోకి హత్తుకోవాలి. కవి ఏమన్నాడంటే—

''ఆమె మెడక్రింది మెత్తలా సేవించింది నా కుడిచేయి
ఆమెను అక్కున జేర్చుకోవాలని
మక్కువతో నా ఎడమ చేతిని పంపితే
అది పడకలా మారి ఆమెను తొలచసాగింది''

నీవు స్త్రీకి అతి సమీపంలోనుండి, ఆమె కన్నులు అరమోడ్పులుగా వుండి, సంయోగం కోసం పరితాపం చెందుతున్నట్లుగా, గాఢమైన నిట్టూర్పులను నీవు వినగలిగితే— ఆమె పరితాపంలో నీవుకూడా భాగం పంచుకోవాలి. అప్పుడు మహోత్కృష్టమైన సంభోగాన్ని నీవు పొందగలుగుతావు. రతిక్రీడకు అనువైన సమయం ఇదేనని తెలుసుకో! అప్పుడా స్త్రీ పొందే ఆనందానికి హద్దులే వుండవు. నీవు గూడా అదే విధంగా ఆనందాన్ని పొందుతావు. ఆమెను అధికంగా ఇష్టపడతావు.